# మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట




4లో..

**మయూరి వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు**

## విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి

**● తెలంగాణ విద్యాకమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి**



అధికారులతో సమీక్ష చేస్తున్న ఛైర్మన్ మురళి, కలెక్టర్

**గద్వాల నవంబర్ 2 ప్రభాతవార్త:** విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి నూతన విధానాలను రూపొందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలంగాణ విద్యా కమిషన్ ఛైపర్సన్ ఆకునూరి మురళి అన్నారు. శనివారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హోల్ నందు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తో కలిసి మండల విద్యా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ మాట్లాడుతూ విద్యావ్యవస్తలో ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక స్థాయి నుండి 6 నుంచి 12 తరగతులు వరకు ఇంగ్లీష్ లేదా తెలుగు మీడియం పాఠశాలలను నడపడానికి అధికారుల నుండి సలహాలు కోరారు. ఈ సందర్భంగా అధికారులు తమ సూచనల అందించగా, ఛైర్‌పర్సన్ వాటిపై స్పందించారు. మౌలిక వసతులు, రవాణా సదుపాయయాలతో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్య అందించాల్సిన అవసరాన్ని ఛైర్ పర్సన్ ముఖ్యంగా ప్రస్తావించారు. అలాగే ప్రాథిమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు విద్యార్థుల అభివృద్ధికి విద్యా వ్యవస్థను జాగ్రత్తగా పునర్నిర్మించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి. పిల్లలకు చదువుపై ఆసక్తి కలిగించే విధంగావాటిని అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థుల కోసం తీసుకున్న ఈ విధానాలు, సలహాలను ప్రభుత్వానికి అందజేసి అమలు చేసే విధంగా కృషి చేస్తున్నానారు. జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో అక్షరాస్యతను పెంచడానికి కృషి చేస్తామని అన్నారు. ఉత్తమ విద్యార్థులను తయారు చేయడంలో ఈ చర్చ సానుకూల మార్పులు తీసుకురావాలన్న ఉద్దేశంతో నిర్వహిం బడిందని అన్నారు. శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, పెద్దవారందరూ తమ అభిప్రాయాలు తెలిపారు. విద్యా అభివృద్ధికి కొత్త ఆలోచనలు వస్తే తమ దృష్టికి తీసుకొస్తామన్నారు. ఈ సమావేశంలో కమిషన్ సభ్యులు జోష్ణ శివారెడ్డి, చారకొండ వెంకటేష్, విశ్వేశ్వరయ్య, డిఈఓ రవీందర్, ఎం.బి ఫౌండేషన్ వెంకట్‌రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**● వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**



జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులతో సెల్ఫీ ఫోటో దిగుతున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి రూరల్ నవంబరు 02 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కారు పెద్దపీట వేసిందని మండలానికికొక ఎడ్యుకేషనల్ హబ్ ను ఏర్పాటు చేసి నిరుపేదలందరికీ ఉన్నత విద్యను అందించేందుకు చర్యలు చేపట్టిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి చిట్యాల గ్రామ శివారులోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో శనివారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలకు వచ్చిన ఎమ్మెల్యేకు విద్యార్థులు గౌరవ వందనంతో ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరు ఉత్తమమైన మార్గాలను ఎంచుకొని వాటి దిశగా చదువును కొనసాగించాలని సూచించారు. విద్యతో పాటు ప్రతి విద్యార్థికి ఆటలు కూడా ఎంతో అవసరమని నేడు ఆటలలో విద్యార్థులను జాతీయ స్థాయిలో తర్ఫీదు నందించేందుకు. విదేశాలకు పంపేందుకు సైతం తమకు మన హక్కు అన్ని అవకాశాలు ఉన్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యే గా తాను, స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ గా శివసేన రెడ్డి ఉన్నారని క్రీడల్లో నైపుణ్యం గల విద్యార్థులకు ఇది మంచి అవకాశం అని పూర్తి స్థాయిలో ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఉన్నత విద్య క్రీడల పై మాత్రమే దృష్టి సారించాలని మొబైల్ ఫోన్‌ను కేవలం మాట్లాడేందుకు ఉపయోగించాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో విధులు నిర్వహించిన పూర్వపు ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం విద్యార్థులతో మమేకమై పోయిన ఎమ్మెల్యే కాసేపు వారితో సెల్ఫీలు దిగుతూ గడిపారు. ఈ సందర్భంగా తమకు డైట్ చార్జీలు1330 రూపాయలకు పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విద్యార్థులు ధన్యవాదాలు తెలియజేశారు. వనపర్తి మున్సిపాలిటీ ఛైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ ఛైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ మండలాల నాయకులు విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు కుటుంబ సర్వే

- ◆ తెలంగాణ సమగ్ర ఇంటింటి సర్వే దేశానికే ఆదర్శం
- ◆ బీద వర్గాల అభ్యున్నతి కోసం సమగ్ర సర్వే
- ◆ రాహుల్‌గాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు
- ◆ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, నవంబరు 02 ప్రభాతవార్త:** తెలంగాణ సమగ్ర ఇంటింటి సర్వే దేశానికే ఆదర్శమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమగ్ర ఇంటింటి సర్వే పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 6న నుంచి ఈ నెల 30వరకు నిర్వహించే సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, ఉద్యోగ, సమగ్ర ఇంటింటి సర్వేను ఉద్యమంలా చేపట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేశ ప్రజల ఇబ్బందులు తీర్చేందుకు కుటుంబ సర్వే చేపడుతున్నామని ఎమ్మెల్యే అన్నారు. బీద వర్గాల అభ్యున్నతి కోసం సమగ్ర సర్వేను ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతుందన్నారు. గత 70 ఏళ్లుగా ఏ ప్రభుత్వాలు చేయని విధంగా రాహుల్‌గాంధీ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇంటింటి సర్వే పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఇతర నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డి మార్గదర్శంలో ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సర్వేలోరాష్ట్రంలో 80వేల మందిని సమగ్రఇంటింటి సర్వే కోసం నియమించారన్నారు. తారతామ్యాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీ పెద్దల దిశా నిర్దేశంలో ముందుకు సాగాలన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఉన్నతిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. దేశంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులు తెచ్చింది కాంగ్రెస్ పార్టీనే అని అన్నారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో చేపట్టిన కుటుంబ సర్వే పూర్తి స్థాయిలో జరగలేదని, 56ప్రశ్నలతో సర్వే చేపడుతున్నామని, అన్ని ప్రశ్నలకు పూర్తిగా సమాచారం పొందు పరిచేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని వర్గాలకు సమన్యాయం చేకూరుతుందని, సామాజిక సర్వే విజయవంతానికి ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, పట్టణ నాయకులు, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

- ◆ ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్‌లను గుర్తించాలి
- ◆ రైస్ మిల్లుల వద్ద తాలుపేరుతో ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదు
- ◆ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- ◆ ధాన్యం కొనుగోళ్లపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్ష...



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి...పాలొన్న జిల్లా అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 02 ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందన్నారు. జిల్లాలోనిర్ధేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సన్నరకం ధాన్యం సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.500ల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రతిపాదికన ఏర్పాటు చేయాలన్నారు. దొడ్డు రకం ధాన్యం సన్న రకం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోను రావద్దన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడీనికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారెంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకొని ధాన్యం కేటాయింపు చేయ వచ్చునన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్లతో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ నుంచివీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు కే.సీతారామారావు, దేవ సహాయం, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయాధికారి చంద్రశేఖర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ సాఫీగా జరగాలి

**● రైతులకు ఇబ్బందులు రానీయొద్దు ● మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశం**



మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి, హాజరైన అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 02 ప్రభాతవార్త:** రైతులకు ఇబ్బందులు ఏర్పడకుండా సాఫీగా ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వానాకాలం 2024,25 పంట ధాన్యం కొనుగోలుకు సంబంధించిన సమావేశానికి ఆయా శాఖల అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల కార్యదర్శులు, కొనుగోలు కేంద్రాల ఇంఛార్జిలు, సహకార శాఖ అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్‌లకు ధాన్యం కొనుగోలుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంట విక్రయం విషయంలో రైతులు ఇబ్బందులకు గురి కాకుండా, పూర్తిగా పారద ర్శకంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. ధాన్యం సేకరణ ముగిసే అంతవరకు పకడ్బందీగా పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు కోసం వేర్వేరుగా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి కేంద్రంలో తప్పనిసరిగా వేయింగ్ మిషన్, ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు కోసం ట్యాబ్‌లు సమకూర్చుకోవాలన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా త్రాగునీటి సౌకర్యం, టెంట్ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలును నిరంతరం పర్యవేక్షించి ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రిడ్ ఏ రకానికి క్వింటాల్‌కు రూ. 2320లు, సాధారణ రకం రూ. 2300 మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. సన్నరకం ధాన్యంకు ప్రతి క్వింటాల్‌కు అదనంగా రూ.500లు చెల్లించనున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలను సాకుగా చేసుకుని రైతులకు నష్టపరిచే ప్రయత్నాలను ఎంత మాత్రం ఉపేక్షించడం జరిగదన్నారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలు రూ. 500ల బోనస్ చెల్లిస్తున్నందున ధాన్యం సేకరించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర అందేలా చూడాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఉందన్నారు. రైతులకు కొనుగోలు చేసిన వెంటనే 48 గంటల్లో రైతుల ఖాతాల్లో చెల్లింపులు చేయాలని అన్నారు. రైతుకు నిర్ణీత నాణ్యతా ప్రమాణాలు మేరకు ధాన్యం తీసుకువచ్చేలా అవగాహన కలిగించాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, డిఆర్‌డిఓ నర్సింహులు, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేష్, పౌర సరఫరాల సంస్థ డిఎం విక్రమ్, జిల్లా సహకార అధికారి శంకరాచారి, ఆడిట్ అధికారి టైటస్ పాల్, మార్కెటింగ్ అధికారి టైటస్ పాల్, మార్కెటింగ్ అధికారి బాలమణి అధికారులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీని ప్రక్షాళన చేయాలి

**● 10 ఏళ్లలో దెబ్బతిన్న వ్యవస్థను పునరుద్ధరించాలి ● పియూ విసి శ్రీనివాస్‌కు సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం**



సీఎంను కలిసిన పాలమూరు విశ్వ విద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ శ్రీనివాస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 02 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని యూనివర్సిటీలను నూటికి నూరు శాతం ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని, ఉన్నత విద్యకు సంబంధించి గడిచిన పదేండ్లలో దెబ్బతిన్న వ్యవస్థలను తిరిగి పునరుద్దరించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నత విద్యా మండలికి, వైస్ ఛాన్సలర్లకు సూచించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌తో పాటు అన్ని యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు ముఖ్యమంత్రితో జుబ్లిహిల్స్‌ని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పాలమూరు విశ్వ విద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ సీఎంను కలిశారు. కొంత కాలంగా యూనివర్సిటీల పట్ల విశ్వాసం సన్నగిల్లింది. తిరిగి వర్సిటీల గౌరవం పెంచే దిశగా పని చేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. మంచి పని చేయడానికి వైస్‌ఛాన్సలర్లకు స్వేచ్ఛ ఉంటుంది. ప్రభుత్వ సహకారం ఉంటుంది. తప్పు జరిగితే ఆశ్చర్యకరమైన నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుందని చెప్పారు. యూనివర్సిటీల్లో డ్రగ్స్, గంజాయి విక్రయాలపై దృష్టి సారించాలని, అలాంటి విద్యార్థులను గమనించి కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆదేశించారు.

# జనాభా నిష్పత్తిన రిజర్వేషన్లు కేటాయించాలి

**● బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ**



అభివాదం చేస్తున్న బిసి సంఘాల నాయకులు

**మహబూబ్‌నగర్, నవంబరు 02 ప్రభాతవార్త :** జనాభా దామాషా నిష్పత్తిన బిసిలకు రిజర్వేషన్లు కేటాయించాలని బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో బిసి జాగృతి సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిసి జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ దేశంలో రెండు శాతానికి మించి పేదలు లేని అగ్రకుల ప్రజలకు విద్యా, ఉద్యోగాలలో సామాజిక న్యాయ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం 10 శాతం రిజర్వేషన్లు కేటాయించి బిసిల హక్కులను కాలరాసిందని విమర్శించారు. ఏడవ గ్యారంటీ సామాజిక న్యాయమని ప్రగల్భాలు పలికిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నామినేటెడ్ పోస్టులతో పాటు గ్రూప్ వన్ ఉద్యోగాలలో బిసి సామాజిక వర్గానికి చెందిన నిరుద్యోగులను దగా చేయడానికి జిఓ 29ని రద్దు చేయాలని తెలిపారు. ఈనెల 6 నుంచి ప్రారంభించే సమగ్ర కుటుంబ సర్వే నివేదికతో పాటు రాష్ట్రంలోని అన్ని కులాల జనాభా లెక్కలను డిసెంబర్ మొదటి వారం నాటికి బహిరంగంగా ప్రకటించి, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలతో పాటు రాజకీయ, విద్య, ఉద్యోగ, ఉపాధి పాలన రంగాలలో జనాభా దామాషా నిష్పత్తిన -మిగతా4లో..



ప్రయాణీకులతో బయలుదేరుతున్న లాంచ్

## సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచ్ ప్రారంభం

**కొల్లాపూర్, నవంబరు 02 ప్రభాతవార్త:** కొల్లాపూర్ మండల పరిధిలోని సోమశిల గ్రామంలో కృష్ణానదిలో సోమశిల నుంచి శ్రీశైలానికి లాంచీ క్రూయిజ్ సేవలు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభమయ్యాయి. కృష్ణమ్మ ఒడిలో, నల్లమల అడవి పచ్చదనం అందాలను వీక్షిస్తూ కృష్ణా నదిలో సాగే జల విహారానికి తెలంగాణ పర్యాటక శాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. గత వారం క్రితం అక్టోబర్ 25న స్థానిక మంత్రి జూపల్లి కృష్ణారావు టూరిజం శాఖ అధికారులతో కలిసి సోమశిలలో రివర్ కమ్ లాంచ్ క్రూజర్ సేవలను స్వయంగా నడిపి ప్రారంభించారు. యాత్రికుల కోసం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. సోమశిలటు శ్రీశైలం వరకు ప్రతి శనివారం ఏసీ క్రూయిజ్ లాంచ్ వెళ్తుందని భక్తులు ప్రయాణీకులు ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు. దీంతో అక్టోబర్ 2 శనివారం రోజు ప్రయాణీకులు సోమశిల నుండి శ్రీశైలానికి రివర్ కమ్ క్రూజ్ లాంచ్ ప్రయాణం చేశారు. సోమశిల నుంచి శ్రీశైలం వరకు సింగిల్ రైడ్‌తో పాటు రౌండప్ క్రూయిజ్ జర్నీ ధరలను నిర్ణయించారు. ఈ రెండు వేర్వేరు ప్యాకేజీలకు ఒకే రకమైన టికెట్ ధరలే వర్తిస్తాయని టూరిజం అధికారులు వెల్లడించారు. సింగిల్ జర్నీలో పెద్దలకు రూ.2 వేలు, చిన్నారులకు రూ. 1600లుగా నిర్ణయించారు. ఈ ప్యాకేజీలో లాంచీ ప్రయాణంతో పాటు టీ, స్నాక్స్ అందించనున్నారు.

## అంతర్ జిల్లా దొంగలు పట్టివేత

**● రూ.9,35లక్షల అభరణాలు, డబ్బులు స్వాధీనం**



వివరాలు వెల్లడిస్తున్న సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి,



దొంగల నుంచి రికవరి చేసిన సొత్తు

**వెల్దండ, నవంబరు 02 ప్రభాతవార్త:** దుర్బుద్ధితో డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో జల్సాలకు అలవాటు పడి దొంగత నాలకు పాల్పడుతూ పోలీసులకు దొంగలు చిక్కి కటకటపాలైన సంఘటన చోటు చేసుకుంది. మండల కేంద్రంలో పోలీస్ సర్కిల్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో దొంగలను ప్రవేశ పెట్టి సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లా డుతూ హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గల కొట్ర చౌరస్తా వద్ద ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ తనిఖీలు చేపట్టగా శనివారం ఉదయం 9గంటలకు అనుమానస్పదంగా తిరుగు తున్న టీఎస్07కేఈ 9436 ఇర్టికా కారులో ఉన్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా చేసిన దొంగతనాలను ఒప్పుకున్నట్లు వివరించారు. ఊడాల మాణిక్యం అలియాస్ మణి (24) వికారబాద్ జిల్లా, చింత బాలరాజు బల్మూర్ మండలానికి చెందిన వీరికి మరో ఇద్దరు మైనర్లు తోడయ్యారు. మణిపై 17 దొంగతనం కేసులు ఉండటంతో పాటు గతంలో బైక్‌లు దొంగతనాలకు పాల్పడ్డాడని సీఐ పేర్కొన్నారు. పలు మండ లాల్లో ఇండ్లకు తాళాలు వేసిన ఇండ్లను గుర్తించి వంగూరు మండలం రంగాపూర్ గ్రామంలో వెండి వస్తువులు, కల్వకుర్తి మండలం లింగసానిపల్లి గ్రామంలో సిల్వర్, గోల్డ్, ఉప్పు నుంతల మండలం జప్తీ మిట్టసదగోడు గ్రామంలో వెండి, నగదును దోచుకెళ్లి మొత్తం 9 తులాల బంగారం, వెండి 1.2 కిలోలు, రూ.40వేల నగదు, 2 మొబైల్ ఫోన్ల విలువ మొత్తం రూ.9.35లక్షల వరకు ఉంటుందన్నారు. దొంగతనాలకు ఐరన్‌రాడ్, స్క్రూల్‌డ్రైవర్‌ను -మిగతా4లో..

## ఛలో నారాయణపేటను విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న తపస్ నాయకులు

**ఉట్కూర్, నవంబరు 02 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల దగ్గర ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తపస్ మండల అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్రశాఖ పిలుపు మేరకునవంబర్ 5వ తేదీన, ఉద్యోగ, ఉపాధ్యా యుల సమస్యల పరిష్కారానికై నారాయణపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్య క్రమం నిర్వహించబడుతుందని, పెండింగ్‌లో ఉన్న డిఏలు, పిఆర్సీ ని వెంటనే అమలు చేయాలని, అదేవిధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం 2004 సంవత్సరం తర్వాత ఉద్యోగంలో చేరిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్రధానమైన డిమాండ్లతో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలోపాల్గొని విజయవంతం చేయాలని తపస్ ఉట్కూర్ మండల అధ్యక్షులు కృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమం లో తపస్ జిల్లా సమన్వయకర్త సురేష్, నర్సింగప్ప, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్, కిరణ్, బన్నేష్, నర్సింలు, మంజుల, శ్రీధర్, పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఛాంపియన్లుగా నిలవాలి


క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**మక్తల్, నవంబరు 02 ప్రభాతవార్త:** మక్తల్ ప్రాంత క్రీడలకు, క్రీడాకారు లకు పుట్టినిల్లు లాంటిదని, దీన్ని మరోసారి నిజం చేస్తూ త్వరలో జరిగే జోనల్ స్థాయి క్రీడల్లో చాంపియన్లుగా నిలవాలని సంగంబండ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ చంద్రకళ, విశ్రాంత పీఈటి బి.గోపాలం అన్నారు. ఈ నెల 11 నుండి 14 వరకు జడ్చర్లలో జరిగే సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలల జోనల్ స్థాయి క్రీడలకు సంగంబండ బాలికల గురుకుల పాఠశాల నుండి ఖోఖో, కబడ్డి, వాలీబాల్, హ్యాండ్‌బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్, క్యారమ్స్, చెస్ మొదలగు క్రీడలలోపాల్గొనే క్రీడాకారులకు పాఠశాలలో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని శనివారం వారు సందర్శించి క్రీడాకారులకు మెలకువలతో పాటు సలహాలు, సూచనలు అందజేశారు. జోనల్ స్థాయి బాలికల క్రీడలకు 116 మందిని ఎంపిక చేసినట్లు, ఈ శిక్షణ ఈ నెల 10 వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో దబెరా మాక్సిన్, కౌసల్య, నవనీత, ప్రియాంక, నందిని, శారద, లక్ష్మి, శ్రీలత, తిరుపతమ్మ, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్స్, స్కాలర్‌షిప్ విడుదల చేయాలని ఎమ్మెల్యేకు వినతి


ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మక్తల్ టౌన్, నవంబరు 02 ప్రభాత వార్త :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గతమూడు సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న టీజర్ సిమెంట్ స్కాలర్‌షిప్ రూ.6350కోట్ల పైచిలుకు బకాయిలను విడుదల చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి పిడిఎస్‌యు విద్యార్థుల ఐక్యత ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి. భాస్కర్ మాట్లా డుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకుచెందిన విద్యార్థులకు ఫీజు రియాంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల మీద ఆధారపడకుండా చదువును కొనసాగిస్తున్నారు. పై చదువుల కోసం వెళ్లాలంటే తప్పకుండా ప్రస్తుతం చదువుతున్న చదువు పట్టా సర్టిఫికెట్స్‌కావాలి అయితే ఫీజు రియాం బర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ రాకపోవడం వల్ల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యార్థులకు విడుదల చేయాల్సిన రూ. 6350 కోట్ల బకాయిలను విడుదల చేయాలని అన్నారు. లేని ఎడలత్వరలో జరిగే అసెంబ్లీ సమావేశాల్లోఅసెంబ్లీని ముట్టడిస్తామనిఅన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లాసహాయ కార్యదర్శి సంధ్య, జిల్లానాయకులు అజయ్, నాయకులు గణేష్, రవి, గోపి, కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడికి రూ. 2 లక్షల విరాళం


రూ.2 లక్షల చెక్కును అందజేసిన దృశ్యం

**చిన్నంబావి, నవంబరు 02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దగడపల్లి గ్రామంలో గంగమ్మ దేవత గుడి అభివృద్ధికి తన వ్యక్తిగతంగా కాంగ్రెస్ నాయకులు కొత్త కళ్యాణ్‌కుమార్‌రావు రూ. 2 లక్షల విరాళం అందజేశారు. శనివారం గంగమ్మ తల్లిని దర్శించుకున్న ఆయన కార్యక్రమం తిలకించారు. దేవత గంగమ్మ తల్లిని దర్శించుకుని ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయంగా రూ. 2 లక్షల చెక్కును అందజే శారు. కార్యక్రమంలోచిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, బక్కి శ్రీనివాస్, చింతల శ్రీను, శంకర్‌యాదవ్, బాలకృష్ణనాయుడు, కుమ్మరి వెంకట స్వామి, ములకల పల్లి వెంకటస్వామి, కిషన్‌రావు, గంగరాముడు, కె.నారాయణ, కొమ్ము వెంకట స్వామి, చింతల వెంకట స్వామి, గ్రామ ప్రజలు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసిన గురుకుల విద్యార్థులు


సీఎంకు ధన్యవాదాలు తెలుపుతున్న విద్యార్థులు

**పెబ్బేరు నవంబరు 02 ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా గురుకుల విద్యార్థిని విద్యార్థులు తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి థాంక్యూ సీఎం సార్ అంటూ ధన్యవాదాలు తెలుపుతున్న విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ హాస్టళ్ళు, అన్ని గురుకులాల్లో డైట్, కాస్మొటిక్ చార్జీలను 40 శాతం మేరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలు పుతూ పలుచోట్ల విద్యార్థినీ విద్యార్థులు సంబురాలు చేసుకున్నారు. స్కూల్ పిల్లల్ని ఉచితంగా పర్యాటక ప్రదేశాలకు తీసుకెళ్లేందుకు ఉద్దేశించిన తెలంగాణ దర్శిని కార్యక్రమం పైనా వారు తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. గురుకుల విద్యా సంస్థలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణపడి ఉంటామని వివిధ గురుకులాల విద్యార్థిని విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



**పెబ్బేరు నవంబరు 02 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం తోమాలపల్లి గ్రామంలో శనివారం రోజు సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఎరుకలి అచల్ కుమార్ సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందచేయడం జరిగింది. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, సర్వేష్, సీనియర్ నాయకులు దయాకర్‌రెడ్డి, యుగేందర్‌రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు, శివసాయి, వనం మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు భీమా కల్పించిన మోడీ

### నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నందు నామాజీ

**నారాయణపేట టౌన్, నవంబరు 02 ప్రభాతవార్త :** 70 ఏళ్లు దాటిన ప్రతి వృద్ధులకు ఆరోగ్య యోజన కల్పించడం ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని నారాయణపేట మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక్కసారి ఆసుపత్రి పాలైతే కూడబెట్టుకున్న ఆస్తులు కరిగిపోయే పరిస్థితి ఉందన్నారు. దానిని గుర్తించి ప్రధాని నరేంద్రమోడీ 70 ఏళ్లు నిండిన ప్రతి వృద్ధులకు ఎలాంటి షరతులు లేకుండా రూ. 5 లక్షల వరకు ఉచిత ఆరోగ్యం అందించేందుకు పిఎం జన ఆరోగ్య యోజన పథకం ప్రారంభించారని అన్నారు. ఈ పథకం కింద అన్ని రకాల వ్యాధులకు రూ. 30 వేల ఆసుపత్రుల్లో వైద్యం లభిస్తుందని తెలిపారు. ఈ వైద్యం పొందేందుకు 70 ఏళ్లు నిండిన వృద్ధులందరూ అర్హులేనని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి వృద్ధులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనే

## ఉపాధ్యాయులకు శిక్షణ ఏర్పాటు చేయాలి

### ◆ వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి


కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి నవంబరు 02 ప్రభాతవార్త:** సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొనబోయే ఉపాధ్యాయులకు అందరికీ సోమవారం శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో సమగ్ర ఇంటింటి సర్వేలో ఉపాధ్యాయుల పాత్ర, డేటా ఎంట్రీ విషయంపై అదనపు కలెక్టర్ కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ తో కలిసి అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర సర్వేలో పాల్గొనబోయే ప్రాథమిక ఉపాధ్యాయులందరికీ సోమవారం తహశీల్దార్లు, ఎంపీడీఓ, ఎంఈఓల ఆధ్వర్యంలో మండల స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. టీచర్లకు ఎన్యూమరేటర్ బ్లాకులను కేటాయించే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని చెప్పారు. అదేవిధంగా, సర్వే ప్రారంభమైన తర్వాత డేటా ఎంట్రీ ప్రక్రియను కూడా వేగంగా, పకడ్బందీగా చేయాలన్నారు. నవంబర్6 నుంచి సర్వే ప్రారంభం కానున్న నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా సర్వేకు సన్నద్ధం కావాలన్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో కిషన్, సీపీఓ భూపాల్ రెడ్డి, విద్యా శాఖ అధికారులు మహానంది, తదితరులు పాల్గొన్నారు.

## భూత్పూర్ శివాలయంలో ఆకాశదీపం ప్రదర్శన


భూత్పూర్ శ్రీరామలింగేశ్వరాలయంలో ధ్వజస్తంభం వద్ద దీపానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**భూత్పూర్, నవంబరు 2, ప్రభాతవార్త:** కార్తీక మాసం ఆరంభం సందర్భంగా శనివారం భూత్పూర్ పట్టణ కేంద్రంలో వెలసిన ఎనిమిది శతాబ్దాల చరిత్ర కల్గిన శ్రీరామలింగేశ్వరాలయ ఆవరణలో ఉన్న ధ్వజ స్తంభంపై ఆకాశదీపాన్ని వెలిగించి భక్తుల సమక్షంలో ప్రత్యేక పూజల నడుమ ధ్వజ స్తంభంపైకి ఎగురవేశారు. పరమ శివుడికి ఇష్టమైన కార్తీకమాసం ఆరంభ రోజున శివాలయ ఆవరణలో ధ్వజస్తంభంపై ఆకాశదీపాన్ని ఎగురవేసే ఆనవాయితీ ఉంది. ఆలయ ట్రస్టీ సత్తూర్ అశోక్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ ప్రధానార్చకుడు మంజునాథస్వామి నిర్వహించిన శివ ప్రత్యేక పూజల అనంతరం జ్యోతి ప్రజ్వళన గావించి దీపాన్ని ధ్వజస్తంభంపైకి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సత్తూర్ అశోక్‌గౌడ్‌తో పాటు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సత్తూర్ సురేష్‌గౌడ్, బీసీ నాయకుడు గొడుగు వెంకటరాజు, సత్తూర్ తిరుపతయ్యగౌడ్‌తో పాటు ఉపాధ్యాయులు కడప వెంకటనారాయణ ఇతర భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుండి డిసెంబర్ 1 వరకు పోలీస్ యాక్ట్ అమలు

### ◆ గద్వాల ఎస్పీ శ్రీనివాస్ రావు


మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్ రావు

**గద్వాల నవంబర్ 02 ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగం గా నేటినుండి వచ్చే నుల (డిసెంబర్) 1 వ తేదీ వరకు జోగుళాంబ గద్వాల్ జిల్లా వ్యాప్తంగా నిషేధిత ఆజ్ఞలు 30 యాక్ట్ జారీ చేసినట్లు జిల్లా ఎస్పీటి. శ్రీనివాస రావు తెలిపారు. 1861 పోలీస్ చట్టం రూల్ 30 లోని నిబంధనల మేరకు నిషేధాజ్ఞల సమయంలో డి.ఎస్పీ లేదా ఉన్నతాధికారుల నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి బహి రంగ సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని, అలాగే ఆయుధాలు, పేలుడు సామాగ్రి, కర్రలు వంటివి తీసుకువెళ్లడం నిషే ధమని, రోడ్లు, పబ్లిక్ స్థలాలలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించడం, సమూహాలు గా ఏర్పడటం వంటివి నిషేధంఅని తెలిపారు. లౌడ్ స్పీకర్లు, డీజేల ద్వారా సందేశాలు ఇవ్వడం, మైకులు వినియోగించడం, ఏదైనా సంస్థలు వాహనాలకు పబ్లిక్ అడ్రస్ సిస్టం లేదా హారన్ల ను వినియోగించడం నిషిద్ధ మని వెల్లడించారు. ఎవరైనా పై నిషేధాజ్ఞలను ఉల్లంఘించినట్లాయితే 1861 పోలీస్ చట్టం ప్రకారం శిక్ష అర్హులవుతారని ఎస్పీ తెలి పారు. అయితే పై నిషేధా జ్ఞల నుండి విధులలో ఉన్న పోలీసు అధికారులు, మిలిటరీలో పని చేసే, హోంగార్డులు, ముంద స్తు అనుమతి పొందిన అంతిమయాత్ర ర్యాలీలకు మినహాయింపు ఉంటుందనీ, పై ఉత్తర్వులు నేటి నుండి వచ్చే నెల (డిసెంబర్) 1వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు అమలులో ఉంటాయని ఎస్పీ తెలిపారు.

## కుటుంబ సర్వే పొరపాట్లు లేకుండా నిర్వహించాలి


సమగ్ర కుటుంబ సర్వేపై అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ

**లింగాల, నవంబరు 02 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహించాలని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో పలు పాఠశాలల ఉపాధ్యాయులకు సమావేశం నిర్వహించి సర్వే చేసే విధానంపై అంశాల వారిగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ ఆంజనేయులు మాట్లాడుతూ ఈనెల 6వ తేదీ నుంచి రాష్ట్రప్రభుత్వం నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమగ్ర ఇంటింటి సర్వే వివరాలను ఏ విధంగా సేకరించాలనే అంశాలపై వివరించారు. సర్వే సిబ్బందికి సంబంధించిన వస్తు సామాగ్రిని ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి క్రమ పద్ధతిలో జాబితాను తయారు చేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్యను నిర్ధారించాలని సర్వేలో ప్రతి కుటుంబానికి సంబంధించిన ప్రాథమిక సమాచారం సేకరించి ఫారంలో నమోదు చేయాలని సూచించారు. సర్వే పూర్తయిన తదుపరి వివరాలు నింపిన స్టిక్కర్లను అతికించాలన్నారు. సర్వేలో క్షుణ్ణంగా పరిశీలించి సర్వే నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఓ చంద్రశేఖర్, తహసిల్దార్ పాండు, మండ విద్యాధికారి బషీర్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖలో ఆర్టిజన్లను క్రమబద్ధీకరించాలి


ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**మక్తల్, నవంబరు 02 ప్రభాతవార్త :** చాలా కాలంగా విద్యుత్ శాఖలో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్లను తక్షణమే క్రమబద్ధీకరించేలా చూడాలని కోరుతూ శనివారం మక్తల్ ఎమ్మెల్యే డా.వాకిటి శ్రీహరికి ఆర్టిజన్ల జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ విషయమై సంబంధిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్టిజన్ల జేఏసీ జిల్లా కమిటి సభ్యులు రమేష్, రాఘవేందర్, బాల్‌రాజ్, దిల్‌దార్, మహేశ్వర్‌రెడ్డి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థికి సన్మానం

**చిన్నంబావి, నవంబరు 02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వెల్టూరు గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థి పూసలపాటి వరుణ్ ఎంబిబిఎస్ సీటు సాధించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త కళ్యాణ్ కుమార్‌రావు వరుణ్ శాలువాతో సన్మానించారు. తన స్వగ్రామం వెల్టూరు గ్రామంలో కురుమూర్తి లక్ష్మీలతనయుడు పుసలపాటి వరుణ్ ఎంబిబిఎస్ సీట్ సాధించడం గ్రామానికి గర్వకారణమని కళ్యాణ్‌రావు కొనియాడారు. గ్రామంలో యువత ఉన్నత విద్యా లక్ష్యాలను చేరుకోవాలని గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అన్నారు. మెడికల్ సీటు సాధించిన వరుణ్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా, తన వ్యక్తిగతంగా అండగా ఉంటామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, వెల్టూరు మాజీ సర్పంచ్ పల్లె మద్దిలేటి, ఆకుల వెంకటేష్, భోగ్యం రమేష్, నరసింహా, కురుమయ్య, తిరుమలేష్, సంజీవ, ప్రకాష్ యాదవ్, రమేష్, కొల్లం శివుడు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


విద్యార్థినిని సన్మానిస్తున్న దృశ్యం

## వినియోగదారుల ఫోరం జిల్లా కార్యవర్గం ఎంపిక


కొత్తగా ఎన్నికైన వినియోగదారుల ఫోరం జిల్లా కార్యవర్గం

**వనపర్తి టౌన్ నవంబరు 02 ప్రభాతవార్త:** వినియోగదారుల ఫోరం జిల్లా కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు, జనరల్ సెక్రటరీ టి శివకుమార్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వినియోగదారుల హక్కుల సంస్థ (హైదరాబాద్) కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ ఎంపికలో జిల్లా అధ్యక్షులుగా బెక్కరి శ్రీనివాసులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్.వెంకటేష్, ప్రధాన కార్యదర్శి, జాయింట్ సెక్రటరీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శివకుమార్, ఖలీల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణకుమారి, కెనగేష్ జాయింట్ సెక్రటరీలు బెక్కరి సత్యనారాయణ బాలరాజులనుఅభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించినియామక పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు.

## పాఠశాలకు మైక్‌సెట్ అందజేత

**కృష్ణ, నవంబరు 02 ప్రభాతవార్త :** కున్సి ప్రభుత్వ పాఠశాలకు గ్రామ క్రికెట్ అసోసియేషన్ యువకులు మైక్‌సెట్‌ను అందజేశారు. శనివారం మండల పరిధిలోని కున్సీ గ్రామ పూర్వ విద్యార్థులు క్రికెట్ అసోసియేషన్ యువకులు కలిసి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రూ. 15 వేల విలువగల మైక్‌సెట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు అందరు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి వ్యక్తి మృతి

**ఖిల్లాఘణపురం నవంబరు 02 ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు నీటి గుంటలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది ఎస్సై సురేష్ గౌడ్ కథనం ప్రకారం మండల పరిధిలోని మానాజీపేట గ్రామానికి చెందిన సామల నాగరాజు వయసు 42 శుక్రవారం నాడు ఉదయం ఏడు గంటలకు ఇంటి నుండి తన వ్యవసాయ కులానికి వెళ్లి తిరిగి రాలేదు. అదే రోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో సాలె మల్లేష్ అనే వ్యక్తి మృతుడి భార్య నిర్మలకు ఫోన్ చేసి నీ భర్త నీటి గుంటలో పడి చనిపోయి ఉన్నాడని తెలిపినాడని వెంటనే భార్య నిర్మల అక్కడికి వెళ్లి చూడగా భర్త మృతి చెంది ఉండ దంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిందని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.

## యువకులకు ఉచిత డ్రోన్ పైలెట్ శిక్షణ

### ◆ రత్నగిరి ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ

**కొల్లాపూర్, నవంబరు02 ప్రభాతవార్త :** కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువకులకు ఉచిత డ్రోన్ పైలెట్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ కన్వీనర్ కేతూరి ధర్మతేజ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం రత్నగిరి ఫౌండేషన్ కార్యాలయంలో మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తున్న తరుణంలో టెక్నాలజీకి అనుగుణంగా పంటపొలాలకు రసాయన ఎరువులు పిచికారి చేసేందుకు డ్రోన్లవాడకం విరివిగా పెరుగుతున్న నేపథ్యంలో కొల్లాపూర్ ప్రాంతంలోని నిరుద్యోగ యువతకు డ్రోన్ పైలెట్ శిక్షణ ఉపయోగపడుతుందని ఆయన అన్నారు. తారాయుఎవి వారిసహకారంతో హైదరాబాద్‌లో 15రోజుల పాటు 12 మంది యువకులకు మొదటి బ్యాచ్‌లో ఈ నెల5వ తేదీ నుంచి ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డిగ్రీ పూర్తయిన నిరుద్యోగ యువకులు కొల్లాపూర్ పట్టణంలోని రత్నగిరి ఫౌండేషన్ కార్యాలయంలోపేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. వివరాలకు9177050558 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

## నూతన ఎక్సైజ్ అధికారికి సన్మానం




**వనపర్తి టౌన్ నవంబర్ 2 ప్రభాతవార్త:** నూతన వనపర్తి జిల్లా ఎక్సైజ్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన బి. శ్రీనివాస్ ని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ శనివారం సన్మానించారు. వనపర్తి ఎక్సైజ్ అధికారిగా పనిచేసిన ప్రభు వినయ్ అవినీతి అక్రమాలకు పాల్పగటంతో ఇటీవలే ప్రభుత్వం అతనిని సస్పెండ్ చేసి అయన స్థానంలో బి. శ్రీనివాస్ ని నియమించింది. ఈ సందర్భంగా జిల్లా ఆబ్కారీ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్‌గౌడ్, బాలరాజు, యాదవ్, మధుగౌడ్, మహిందర్‌నాయుడు, శివగౌడ్, సాయి బాబ, మ్యాదరి రాజు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## 4న అయ్యప్పస్వాముల మాలధారణ

**లింగాల, నవంబరు 02 ప్రభాతవార్త :** ఈనెల 4న సోమవారం లింగాల మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో అయ్యప్ప స్వాముల మాలాధారణ కార్యక్రమం అయ్యప్ప గురుస్వామి శ్రీను (జెసిబి) రాంచందర్ గురుస్వామి ఆధ్వర్యంలో ఉంటుందని తెలిపారు. భక్తి శ్రద్ధలతో మాలాధారణ ధరించాలనుకున్న భక్తులు సోమవారం ఉదయం5 గం.లకుఅయ్యప్ప ఆలయానికి రావాలని సూచించారు. భక్తి పారవశ్యంతో మాలాధారణ ధరించాలని కోరిక ఉన్న భక్తులు గురుస్వామి శ్రీను సంప్రదించాలని కోరారు.

## రోడ్డు వైండింగ్ బాధితులతో సమావేశమైన ఎమ్మెల్యే


రోడ్డు వైండింగ్ బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

**పెబ్బేరు నవంబరు 02 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణంలో పెబ్బేరు నుంచి వనపర్తికి పోయే దారిలో ఇండ్లు కోల్పోయిన బాధితులతో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమావేశం అయ్యారు. బాధితులు ఒకరు ఒకరిని పిలిచి ఎమ్మెల్యే వివరాలు సేకరించారు. 140 మంది బాధితులతో సమావేశం దీంట్లో 14 మంది డబుల్ బెడ్ రూమ్ కావాలని కోరారు. మిగతవారు మా ప్లాట్లు స్థలాలు చాలా విలువైనవి మాఇంట్లు మొత్తం కోల్పోయిన కాబట్టి మాకు రోడ్ ఫేస్ ప్లాట్లు కావాలని ఎమ్మెల్యే ను కోరారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులను గవర్నమెంట్ స్థలాలు ఎక్కడెక్కడ ఉన్నావ్ తనకు సమాచారం ఇవ్వాలని అనంతరం మల్ల ఒక రోజు కలెక్టర్‌తో మాట్లాడి ఎవరెవరికి ఎక్కడ ఇయాలనేది నిర్ధారిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూఅధికారులు, మండల కాంగ్రెస్ కుటుంబ సభ్యులు, రోడ్డు బాధితులు నాయకులు పాల్గొన్నారు.

## కృష్ణానదిలో చేప పిల్లలను వదిలి ఎమ్మెల్యే


చేప పిల్లలను వదులుతున్న అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

**ఇటిక్యాల, నవంబరు 02 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొందిమల్ల గ్రామ సమీపంలోని కృష్ణానదిలో శనివారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు జిల్లా మత్స్యశాఖ అధికారి షకీలాభానుతో కలిసి చేప పిల్లలను కృష్ణానదిలో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ కృష్ణానదిలో చేప పిల్లలను వదలడం ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి దొరుకుతుందని మత్స్యకారులుఇలాంటి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనోరమ, వైస్ ఛైర్మన్ శేఖర్‌రెడ్డి, జిల్లా మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, గంగాధర్, మధుసూదన్‌రెడ్డి, రుక్కు, తిప్పారెడ్డి, సర్దార్, శ్రీను పాల్గొన్నారు.

## నేడు బిసి గర్జనకు వందలాదిగా తరలాలి

### పాలమూరు విశ్వవిద్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ

**మహబూబ్‌నగర్, నవంబరు 02 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న బిసి గర్జనకు మేధావులు బిసి సంఘం నాయకులు తరలివచ్చి విజయవంతం చేయాలని నాయకులు కోరారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఆవరణలో బిసి గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిసి జనగణనకు సంబంధించి మహబూబ్‌నగర్ జిల్లాకు తెలంగాణ బిసి కమిషన్ వస్తున్న సందర్భంగా బిసి కమిషన్‌కు నివేదిక రూపంలో బిసి సమస్యలను అందరి దృష్టికి తీసుకుపోయే విధంగా ఆదివారం మహబూబ్‌నగర్‌లో క్రౌన్ గార్డెన్‌లో జరిగే బిసి మహాగర్జన నిర్వహిస్తున్నట్లు బిసి సంఘం నాయకులు తెలిపారు. జిల్లాలోని బిసి మేధావులు అన్ని బిసి సంఘాల నాయకులు బిసి విద్యార్థులు పాల్గొనాలని అధిక సంఖ్యలో తరలివచ్చి బిసిల ఆకాంక్షలను తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సంజీవ్ ముదిరాజ్, బెక్కం జనార్ధన్, ప్రభాకర్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఇమ్మడి వెంకటేష్, పాలమూరు విశ్వవిద్యాలయం ఆన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామ్మోహన్, పాలమూరు విశ్వవిద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ డా. మణమోని కృష్ణయ్య, రాఘవేందర్, డా. బి. రవిందర్‌గౌడ్, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు రాయప్ప, పిజి విద్యార్థులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అధైర్యం వద్దు.. ప్రతి వడ్ల గింజ కొంటాం

◆ సన్న రకాలకు క్వింటాలకు 500 అదనంగా చెల్లింపు
◆ వనపర్తి జిల్లాలో 241కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సర్వం సిద్ధం
◆ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి


వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి రూరల్ నవంబరు 02 ప్రభాతవార్త:** వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్న దాతలు పండించిన వరి ధాన్యాన్ని చివరి ప్రతి గింజ కొంటామని,సన్నాలు పండించిన ప్రతి రైతుకు 500 రూపాయలను అదనంగా చెల్లిస్తామని అన్నదాతలు ఎవరు అధైర్య పడకూడదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో మెప్మా, సహకార సంఘం, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 3 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో మొత్తం 241 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని అందులో మహిళా సంఘాల ద్వారా ఒక 151,సహకార సంఘాల ద్వారా 117,మెప్మా ద్వారా 2కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పదవులు పోయిన బిఆర్ఎస్ నాయకులు అన్నదాతల పై ముసలి కన్నీరు కారుస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారాలు చేస్తున్నారని అలాంటి దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మకూడదని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి గ్రామంలో అవసరం ఉన్న మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని స్థానిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే మరికొన్ని సెంటర్లను కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికారులు ఏర్పాటు చేయాలని గన్ని బ్యాగులు, ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని ప్రభుత్వనిబంధనల ప్రకారం అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా కొనుగోల్లు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని డబ్బులు చెల్లింపుల్లోనూ ఎటువంటి జాతీయం లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్‌లో పొందుపరుస్తూ ఉండాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తిమార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్ వైస్ చైర్మన్ రామకృష్ణా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మెప్మా అధికారులు అన్నదాతలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## సర్వేలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రానికి రోల్ మోడల్‌గా నిలవాలి : వనపర్తి ఎమ్మెల్యే



కుల గణన కార్యక్రమంలో మాట్లాడుతున్న వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి టౌన్ నవంబరు 02 ప్రభాతవార్త:** ఈ నెల 6వ తేదీ నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలోకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తప్పకుండా పాల్గొనాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. శనివారం వనపర్తి పట్టణంలోని దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాలులో నిర్వహించిన కుల గణన సర్వేపై అభిప్రాయ సేకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సర్వేలో వనపర్తి నియోజకవర్గం రాష్ట్రానికి రోల్ మోడల్‌గా నిలవాలని ఆవిధంగా కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే చేపట్టే అధికారులు మమేకమై సర్వే చేయించాలని ఎమ్మెల్యే సూచించారు.సర్వే చేపట్టే అధికారులతో గ్రామాల్లోని కార్యకర్తలు నాయకులు మమేకమవ్వాలని ప్రతి ఒక్కరి వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేసే విధంగా జాగ్రత్తపడాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను లోతుగా అధ్యయనం చేసిన రాహుల్ గాంధీ కుల గణన చేపట్టాలని చేసిన ఆదేశాల మేరకు పోయిన నెల 30వ తేదీన గాంధీ భవన్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో,కుల గణనపై సానుకూల సమగ్ర చర్చ జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గతంలో కేవలం బీహార్ లోనే ఈ కులగణన కార్యక్రమం జరిగిందని తదనంతరం నేడుతెలంగాణ రాష్ట్రంలోనే కులగణన కార్యక్రమం చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు. ప్రతి కార్యకర్త విధిగా సర్వేలో పాల్గొనాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## దేవాలయం ధర్మకర్తల ప్రమాణ స్వీకారంలో ఎమ్మెల్యే...


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, నవంబరు 02 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం నూతన ధర్మకర్తల ప్రమాణస్వీకార కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీలక్ష్మి నరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ ధర్మకర్తలచే ప్రమాణస్వీకారోత్సవం చేయించారు.అనంతరం ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ దేవాలయాభివృద్ధికి భక్తులకుమెరుగైన సేవలు అందించాలన్నారు. దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన పచ్చని చెట్లు వాతావరణం ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, మండల నాయకులు యాట నరసింహ, స్థానిక నాయకులు, భక్తులు తదితరులు ఉన్నారు.

## బాలుడి మృతికి డెంగ్యూ కారణం కాదు

■ ఉప్పునుంతల వైద్యాధికారిణి డా. స్వప్న


ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న వైద్య అధికారిణి డా. స్వప్న

**ఉప్పునుంతల,నవంబరు 02 ప్రభాతవార్త:** మండలంలోని మర్రిపల్లి గ్రామంలో మృతి చెందిన శశివర్ధన్ డెంగ్యూ వ్యాధి కారణం కాదని, వైరల్ ఫీవర్‌తో మృతి చెందాడని జిల్లా వైద్యాధికారులు స్వరాజ్యలక్ష్మి నిర్ధారించడం జరిగిందని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా.స్వప్న పేర్కొన్నారు. శనివారం గ్రామాన్ని సందర్శించి వివరాలు సేకరించడం జరిగిందని, బాలుడు తీసుకున్న ట్రీట్మెంట్ రిపోర్టును పరిశీలించడం జరిగిందని, బాలుడు వైరల్ ఫీవర్‌తో బాలుడికి నిమోనియా, కాలేయ వాపుకు గురికావడం, పిత్తాశయానికి ఇన్ఫెక్షన్ సోకడంతో బాలుడు మృతి చెందాడని జిల్లా వైద్య అధికారిణి స్వరాజ్యలక్ష్మి నిర్ధారించినట్లు వైద్యాధికారిణి డా.స్వప్న తెలిపారు. శనివారం మర్రిపల్లి గ్రామంలో ఫీవర్ సర్వే చేయించి జరిగిందని, మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంప్‌లో ఎటువంటి జ్వర అనుమానిత కేసులు నమోదు కాలేదని, ముందు జాగ్రత్తగా పైరత్రం స్ప్రే,యాంటీ లర్వాల్ ఆపరేషన్స్ నిర్వహించినట్లు వైద్యాధికారిణి డా. స్వప్న వివరించారు.

## శనీశ్వరస్వామికి తిల, తైలాభిషేకాలు


శనేశ్వరస్వామికి పూజ నిర్వహిస్తున్న భక్తులు

**బిజినేపల్లి,నవంబరు 02 ప్రభాతవార్త :** నంది వడ్డెమాన్ గ్రామంలో కార్తీక మాసం పురస్కరించుకుని శనివారం కార్తీక పాద్యమి సందర్భంగా శ్రీసార్థాసప్త జేష్టమాత సమేత శనేశ్వర స్వామికి ప్రత్యేకంగా తిల, తైలాభిషేకాల పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు డా. గవ్వమఠం విశ్వనాథశాస్త్రి మాట్లాడుతూ ఈ క్రోధినామ సంవత్సరంలో కార్తీక మాసం విశేషంగా ప్రారంభమైందని శనివారం వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు, భక్తి శ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేకంగా అష్టోత్తర నామాలతో తిల, తైలాభిషేక పూజలు చేశారన్నారు. కార్తీక మాసంలో బ్రహ్మసూత్రం గల పరమ శివుని దర్శన చేయడం ఎంతో పుణ్యఫలితమని చెప్పారు. అనంతరం బ్రహ్మసూత్రం గల పరమశివునికి భక్తులచే రుద్రాభిషేక పూజలు, అర్చనలు ప్రత్యేకంగా నిర్వహించినట్లు ఆయన తెలిపారు. గణపతి, నందీశ్వర స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు వేద ఆశ్వీర్వచనం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వి. గోపాలరావు, ఆలయ కమిటి సభ్యులు వీరేశఖర్, ప్రభాకర్, పుల్లయ్య, అర్చకులు గవ్వమఠం శాంతికుమార్, ఉమామహేశ్వర్, సిబ్బంది గోపాల్‌రెడ్డి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు


సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో పాల్గొన్న దంపతులు

**బిజినేపల్లి,నవంబరు 02 ప్రభాతవార్త:** పాలెం అలర్మేల్ మంగ సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసం పురస్కరించుకుని శనివారం సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు కొరవి రామానుజాచార్యులు వేదమంత్రోచ్చరణ మధ్య సత్య నారాయణస్వామి వ్రతాలు జరిపించారు. వ్రతాల్లో దంపతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్తీక మాసంలో ప్రతిరోజు ఉదయం 7గ ం.ల నుండి సాయంత్రం 6 గం.ల వరకు సామూహికంగా వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్‌రంగారావు, ఆలయ అర్చకులు కొరవిజయంత్, శుక్లా,చక్రపాణి ఆలయ సిబ్బంది బాబయ్య, జగదీశ్వర్, వెంకటేష్, వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## అవినీతీ ఆరోపణలపై బదిలీ అయిన అధికారిని బదిలీ రద్దు చేయడానికి ప్రయత్నం!

● కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలలోనే అన్ని శాఖల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయి : మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ,జడ్పిటిసి

**ఖిల్లాఘణపురం నవంబరు 02 ప్రభాతవార్త :** అవినీతికి పాల్పడి బదిలీ అయిన జిల్లా స్థాయి అధికారిని తిరిగి తీసుకురావడంతో వనపర్తి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేతో పాటు ఓ మంత్రి ప్రయత్నిస్తున్నట్లు ఘణ పురం మండల మాజీ ఎంపీపీ కృష్ణా నాయక్ ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలలోనే అన్ని శాఖల్లో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. జూలై మాసంలో జాయిన్ అయిన జిల్లా పౌరసరఫరాల అధికారి ఇర్ఫాన్ అనేక అక్రమాలకు పాల్పడ్డాడని జిల్లాలోని 170 రైస్ మిల్లర్స్ నుండి దాదాపు కోటి యాభై లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆయన ఆరోపించారు. పై అధికారి ఆయన చేసిన అక్రమాలపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదికలు పంపించగా సెప్టెంబర్ మాసంలో బదిలీ చేశారని తిరిగి తీసుకురావడానికి వనపర్తి ఎమ్మెల్యే తో పాటు ఓ మంత్రి ప్రయత్నిస్తున్నారని అవినీతికి పాల్పడిన అధికారిని తిరిగి తీసుకురావడంతో ఉన్నటువంటి అంతర్యం ఏమిటని అవినీతికి పాల్పడిన అధికారి వాటాలో వారికి కూడా భాగం ఉందని భావించాల్సి వస్తుందని తెలిపారు. సివిల్ సప్లై కి చెందిన దాన్యం సరఫరా లారీల టెండర్లను అధికార పార్టీకి చెందిన ఇద్దరు ముఖ్య నాయకులు బి నామి పేర్లతో పొందారని ఇలాంటి సంస్కృతి గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో లేదన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధిపై అధికార పార్టీ నాయకులు దృష్టి సారించాలని అభివృద్ధి కి సహరిస్తామని అవినీతి జరిగితే అడ్డుకుంటామని చెప్పారు. ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ చిన్నారెడ్డికి గతంలో పలుమార్లు ఎమ్మెల్యే గా మంత్రిగా చేసినటువంటి అనుభవం ఉందని జిల్లా కలెక్టర్ తో సమావేశ ఏర్పాటు చేసి అన్ని శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి అక్రమాలు జరగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి సామ్య నాయక్, మాజీ సర్పంచులు ఈనా నాయక్, మన్యం గౌడ్ మాజీ ఎంపిటిసి బెస్త గోపాల్ పాల్గొన్నారు.

## ఆడపిల్లలకు అండగా షీ బృందం




**మాగనూరు,నవంబరు 02 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో నేడు స్పెషల్ ఆఫీసర్ ఎల్. రాధిక ఆధ్వర్యంలో మహిళా భద్రత బృందం సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాధిక మాట్లాడుతూ సమాజంలో మహిళలపై, ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అత్యా చారాలపై హోమ్ మహిళా భద్రతా విభాగం సహాయపడుతుందని ఈ మహిళా భద్రతా విభాగం మే 28, 2018న స్థాపించబడినదని దేశ వ్యాప్తంగా మహిళల భద్రత కోసం చర్యలను మెరుగుపరచడానికి సత్వర సమర్థవంతమైన న్యాయ నిర్వహణ ద్వారా భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఈ విభాగం సమగ్ర, మహిళలకు సురక్షితమైన వాతావరణాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది ఆడపిల్లలు సమాజంలో జరిగే వాటిపైన అవగాహన కలిగి ఉండాలని తప్పకుండా మహిళా భద్రత విభాగం అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల బృందం పాల్గొన్నారు.

## తెలంగాణలో పాఠశాలలకు మౌలిక సదుపాయల కల్పన

■ విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి


సమావేశంలో మాట్లాడుతున్న విద్యాకమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి

**గద్వాల నవంబరు 2 ప్రభాతవార్త:** తెలంగాణలో పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలంగాణ విద్యా కమిషన్ చైర్ పర్సన్ ఆకునూరి మురళి అన్నారు. శనివారం కలెక్టరేట్ ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్ అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎంఈఓ కేజీబీవీ లు డిఈఓ లతో విద్యా వ్యవస్థ పై సూచనలు సలహాలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించే ప్రతి ప్రభుత్వ పాఠశాల బలోపేతం చేసేందుకు సూచనలు ఇవ్వాలని కోరారు. పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు. ప్రధానంగా ఉపాధ్యాయుల సమస్య ఉందని విద్యార్థుల నిష్పత్తి ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పాఠశాలలు కళాశాలలకు వెళ్లేందుకు రవాణా సౌకర్యం కూడా కావాలన్నారు. పలు రంగాల నుండి సూచనలు సలహాలు స్వీకరించి ముఖ్యమంత్రికి నివేదిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు వారి పాఠశాలలో కళాశాలలో ఉన్న సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా తల్లిదండ్రులకు విద్యార్థులను బడికి పంపే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి గ్రామంలో హై స్కూల్ ఏర్పాటు చేయాలని అలాగే జూనియర్ కళాశాలలో విస్తరించాలన్నారు. గద్వాలలో డైట్ , డిఈడి కళాశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. కళాశాలలకు హాస్టల్ వసతి కల్పించాలన్నారు. కమిషన్ సభ్యులు జోష్ట శివారెడ్డి చారకొండ వెంకటేశ్ విశ్వేశ్వరయ్య మాట్లాడుతూ, తెలంగాణ విద్యా కమిషన్ ఏర్పాటు చేసి రాష్ట్రంలో మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలోని గట్టు, కేటీదొడ్డి మండలంలో అక్షరాస్యత శాతం తక్కువగా ఉందని జిల్లాకు ప్రత్యే కంగా విద్యా ప్యాకేజీ ప్రకటించాలని కమిషన్‌కు సూచించారు. ఈ సందర్భంగా 109 సమస్యలు విన్నవించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ మాట్లాడుతూ తెలంగాణ విద్యా కమిషన్ జిల్లాలో పర్యటించిఅక్షరాస్యతా శాతం పెంచేందుకు కృషి చేస్తా రని తెలిపారు. ఇంకా ఏవైనా సలహాలు సూచనలు ఉంటే సలహాలు పంపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ,నర్సింగ్‌రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, కమిషన్ సభ్యులు ప్రో.జ్యోష్ణ, శివారెడ్డి, రాచకొండ వెంకటేశ్, విశ్వేశ్వరయ్య, యం.బి.ఫౌండేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్, ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంక, ఎంఈఓలు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉన్నారు.

## మహిళల సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

● ప్రజపాలనలో మహిళలకు పెద్దపీట ● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

**కొత్తకోట నవంబరు 02 ప్రభాతవార్త:** మహిళలల సాధికారత ప్రభుత్వ లక్ష్యం అని ప్రజాపాలనలో మహిళలకు పెద్ద పీట వేసిందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శనివారంకొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో,కానాయపల్లి గ్రామం, వడ్డెవాట గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలో ప్రారంభించారు. అనంతరం మహిళా సమాఖ్య కార్యాలయంలో అప్పరాల, వడ్డెవాట, చర్లపల్లి, ముమళ్లపల్లి గ్రామాలకు మహిళా సంఘాల ద్వారా మంజురైనా 1కోటి 2 లక్షల రూపాయల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతర్జాతీయ వసతులతో కూడా ఇంటగ్రెటెడ్ పాఠశాల దేవరకద్ర నియోజకవర్గానికి వచ్చిందని అన్నారు. అది ధమాగ్న పురం గ్రామంలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. 25ఎకరాలలో 200 వందల కోట్లతొ 1125 మంది ఉపాధ్యాయులు 2500 మంది విద్యార్థులతో పాఠశాల ప్రారంభం అవుతుందని తెలిపారు. పాలమూరు జిల్లాకు లా కాలెజి, ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేసిందని తెలిపారు. కురుమూర్తి దేవస్థానం జాతర మహోత్సవానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఆహ్వానించినప్పుడు తప్పకుండ వాస్తానని మాట ఇచ్చారని గుర్తు చేశారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందాలే అనే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని చెప్పారు. కోటి మహిళలలను కోటీశ్వర్లను చేయాలన్నదే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం మహిళలకు కల్పించిందని అన్నారు. పూర్తి స్థాయిలో 500 కె సిలిండర్ అందరికి వస్తుందని నా పేరు రాలేదు అనే అపనమ్మకం పెట్టుకోవద్దని అందరికి 5 వందల సబ్సిడి వర్తిస్తుందని గుర్తు చేశారు. నియోజకవర్గంలో 36 వేల కుటుంబాలు ఉండగా వారికీ 1కోటి 26 లక్షలు ప్రభుత్వం కేవలం దేవరకద్ర నియోజకవర్గ ప్రజల కరెంట్ బిల్లులు కడుతుందని చెప్పారు. 18వేల కోట్లు 27 రోజుల్లో రైతుల ఖాతాలో జమ చేసి రుణాలు మాఫీ చేశాడని గుర్తు చేశారు. 10 వేల కోట్లు ఇంకా పెండింగ్లో ఉందని డిసెంబర్ నాటికి అవి కూడా పూర్తి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు కూడా నియోజకవర్గానికి 3 వేల 5వందల ఇండ్లు వచ్చాయని వాటిని ఇచ్చేందుకు కమిటీ లు వేశామని వరి ద్వారా పారదర్శకంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా అనేక పథకాలు ఉన్నాయని చెప్పారు. మహిళలకు కుట్టు మిషన్, మహిళ సంఘాల ద్వారా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు అమ్మ ఆదర్శ సంఘం ద్వారా పనులు అప్పగించామని చెప్పారు. వచ్చే ఏడాది నుండి మహిళా సంఘలకే వడ్ల కొనుగోలు కేంద్రాలను అప్పగించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరా శక్తి క్యాంటిన్ లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కొత్తకోటలో 18 కోట్ల 50 లక్షలు వడ్డీలుని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. గతంలో ఉన్న అభయహస్తం పథకాన్ని మళ్ళీ పునర్నిమిస్తామని తెలిపారు. 125 కోట్లు కొత్తకోట మండలంలో వడ్డీలేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. నాటుకోళ్ల పెంపకం ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి చేసేందుకు 3 లక్షల వరకుఋణం ఇచ్చామని, పాల ఉత్పత్తి ద్వారా భరోసా ఇచ్చేందుకు 40శాతం సబ్సిడీతో మహిళలకు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ ఉమాదేవి, ఎంపీడీఓ చెన్నమ్మ, మార్కెట్‌కమిటీ చైర్మన్ పల్లెపాగుప్రశాంత్, సీడీసీ చైర్మన్ గొల బాబు, ఎపియం రాజశేఖర్, ఎపియం రాములు, నాయకులు బిచుపల్లి, కృష్ణారెడ్డి, బోయేజ్, శేఖర్ రెడ్డి, బాబు, గోకరయ్య, శ్రీను,ముస్తాఫా,సాయిలుయాదవ్, శంకర్ యాదవ్ పాల్గొన్నారు.


మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే

## మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలి

● మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి



**మక్తల్,నవంబరు 02 ప్రభాతవార్త :** మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. మక్తల్ పెద్ద చెరువులో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శనివారం 100శాతం సబ్సిడి తో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతో పాటు మత్స్యకారులు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు కోళ్ల వెంకటేష్, సుకన్య శేఖర్, వల్లంపల్లి లక్ష్మణ్, రవికుమార్, తిరుపతి, నర్సింలు, వాకిటి శ్యామ్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## నేడు రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ క్రీడా బాలికల జట్టుకు ఎంపికలు

**మహబూబ్‌నగర్,నవంబరు 02 ప్రభాతవార్త:** ఈనెల 15వ తేదీ నుండి 17వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి సబ్ జూనియర్‌లో పాల్గొనుటకు నేడు జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో రాష్ట్రస్థాయి జూనియర్ సబ్ జూనియర్ బాల బాలికల జట్లకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గో సంఘం ప్రధాన కార్యదర్శి గులాం అఫ్రోజ్ ప్రకటనలో తెలిపారు. నైపుణ్యం గల విద్యార్థులు క్రీడాకారులు నేడు ఉదయం 10 గం.లకు లిటిల్ స్కాలర్స్ పాఠశాలలో నివేదించాలని కోరారు. వివరాలకు 9885242848 నంబర్‌ను సంప్రదించాలని ఆకాంక్షించారు. జాతీయస్థాయి పోటీలో నివేదించాలని తెలిపారు.

బిజెపిని గ్రామ స్థాయికి తీసుకుపోవడంలో

## ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలి

■ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎల్లేని సుధాకర్‌రావు


కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎల్లేని సుధాకర్‌రావు

**కొల్లాపూర్,నవంబరు 02 ప్రభాతవార్త :** భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పిలుపు మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కొల్లాపూర్ నియోజకవర్గ ఇంఛార్జి ఎల్లేని సుధాకర్‌రావు నేతృత్వంలో శనివారం 100 సభ్యత్వాలు పూర్తి చేసుకన్న కార్యకర్తలతో పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్రియాశీలక సభ్యుల సమావేశంలో పాల్గొని వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎల్లేని సుధాకర్‌రావు మాట్లాడుతూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో అధిక ఉత్సాహంతో పాల్గొని గత నెల రోజుల నుంచి కఠోర దీక్షతో విస్తృతంగా సభ్యత్వం చేసి 100 సభ్యత్వాలు పూర్తి చేసిన సందర్భంగా వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలందరు అదే స్ఫూర్తిని ఎన్నికల నాటికి కొనసాగించి బిజెపిని గ్రామ స్థాయికి తీసుకుపోవడం ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## 4న చేప పిల్లల పంపిణీ

**నారాయణపేట టౌన్,నవంబరు 02 ప్రభాతవార్త :** ఈ నెల 4న దామరగిద్ద మండలంలోని ఆశన్‌పల్లి, లక్ష్మీపూర్, లోకుర్తి, పీడంపల్లి, మల్‌రెడ్డిపల్లి, దామరగిద్ద గ్రామాల్లో ఉదయం 11 గం.ల నుంచి 80,100 ఎంఎం సైజ్ గల చేప పిల్లలు పంపిణీ కార్యక్రమం ప్రజా ప్రతినిధులు వీరితో పాటు మండలంలో గల వివిధ గ్రామ మత్స్యకారులు కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా జిల్లా మత్స్యశాఖ అధికారి కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**నారాయణపేట టౌన్, నవంబరు 02 ప్రభాత వార్త :** దామరగిద్ద మండలం మల్‌రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కమ్మరి భీమప్ప మరణించాడు. శనివారం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబానికి భీమప్ప భార్యయైన కమ్మరి రేణకకు రూ. 52,600ల నగదుఆర్థిక సహాయం అందజేశారు.ఆర్థిక సహాయం అందజేసిన వారిలో నాయకులు మాణిక్యప్ప, పెరుమాలు, హన్మంతు, శివకుమార్,సాయిలు,బాలరాజ్, శ్రీనివాస్,గురు,వెంకటప్ప, బోయిని తిప్పన్న,మీదింటి కిష్టప్ప, దాసరి అంజిలప్ప పాల్గొన్నారు.

## జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ సంతోష్

**గద్వాల నవంబరు 2 ప్రభాతవార్త:** జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న సమస్య తలెత్తకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలుఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్నరకం ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్నరకం ధాన్యం సాగుప్రోత్సాహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ కు 500 రూపాయలు బోనస్ ప్రకటించిందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. దొడ్డురకం ధాన్యం, సన్న రకం ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని,సూచించారు. జిల్లాలో రైస్ మిల్లర్ల తాలు, తేమ పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదన్నారు. రైతులు ధాన్యాన్ని అరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. రైస్ మిల్లర్లకు, ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసినందుకు, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు. రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసినధాన్యం భద్ర పరిచేందుకు అవసరం మేరకు ఇంటర్మీడియట్ గోడౌన్‌లను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో రైతులకు చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీనారాయణ, జిల్లా పౌరసరఫరాలఅధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్‌విమల, డిసిఓ ప్రసాద్‌రావు, వ్యవసాయ శాఖ డిఆర్డిఓ శాఖల సహాయ అధికారులు పాల్గొన్నారు.

## రైతులు కష్టపడి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి నవంబరు 02 ప్రభాతవార్త:** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. శనివారం వరి కొనుగోలు అంశంపై రాష్ట్ర ఇరిగేషన్, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ సివిల్ సప్లై డి.ఎస్ చౌహాన్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఈ సారి అత్యధికంగా వరి ధాన్యం ఉత్పత్తి అయ్యిందని, రైతులు కష్టపడి పండించిన పంటను సకాలంలో కొనుగోలు చేసే విధంగా వెంటనే అన్ని కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. ఈ సారి సన్నరకం ధాన్యానికి రైతుకు బోనస్ క్వింటాలుకు 500 చెల్లించడం జరుగుతుందని అందువల్ల సన్న రకం, దొడ్డు రకం వరి కొనుగోలు కేంద్రాలు వేరు వేరుగా ఏర్పాటు చేసి ధాన్యం సైతం వేరుగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సూచించారు. రానున్న కాలంలో చౌక ధర దుకాణాల ద్వారా సన్న రకం బియ్యం ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు సైతం భారీగా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్ల నుండి బ్యాంక్ అండర్ టేకింగ్ అగ్రిమెంట్ చేసుకోవాలని సూచించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలో వరి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందనీ తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో ఫ్యాన్‌లు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, తమ శాతం సమస్యను తగ్గించేందుకు రైతులు వ్యవసాయ విస్తీర్ణాధికారి సూచనలు పాటించి వారు చెప్పినప్పుడే కోతలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. హార్వెస్టర్ ద్వారా కోతలు జరిగినప్పుడు 18-20 ఆర్.పి.యం పెట్టుకొని కోతలు చేసే విధంగా హార్వెస్టర్లను సూచించాలని తెలియజేశారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్‌రెవెన్యూజి.వెంకటేశ్వర్లు,సివిల్ సప్లైఅధికారి విశ్వనాథ్,డి.యం ఇర్ఫాన్, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్, డి.పి.యం అరుణ,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు మేలైన ధరను అందించాలి

**- పత్తి రైతుల సంక్షేమానికే సీపీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



పత్తిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, నవంబరు 02 ప్రభాతవార్త:** పత్తి రైతుల సంక్షేమం కోసమే ప్రభుత్వం సీపీఐ ద్వారా పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గేటు వద్ద శ్రీ వెంకటేశ్వర జిన్నింగ్ మిల్లు పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పత్తిని పరిశీలించారు. అనంతరం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే వరి పంటకు మద్దతు ధరతో పాటు రూ.500ల బోనస్ ప్రకటించారని గుర్తు చేస్తూ పత్తి రైతులకు కూడా మేలైన ధరను అందించేందుకు ప్రభుత్వం కృషి చేసిందన్నారు. పత్తి కొనుగోలు దారులు రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని రైతులు తీసుకొచ్చిన పత్తి పంటకు మద్దతు ధరను అందించాలని ఆయన సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పత్తి కొంత మేర నష్టపోయిందని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు శ్రీవెంకటేశ్వర జిన్నింగ్ మిల్ యాజమాన్యం గోపిరెడ్డి రాంరెడ్డి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యులు ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్‌ఆనంద్‌కుమార్, నాయకులు సంజీవ్‌కుమార్‌యాదవ్, గోలి సురేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు గోపిరెడ్డి చిన్న రాంరెడ్డి, గోరటి శ్రీనివాస్, రవీందర్, బాలునాయక్, సతీష్‌లను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు వర్గాల భాస్కర్‌రెడ్డి, జిల్లెల్ల రాములు, చంద్రకాంత్‌రెడ్డి, రమాకాంత్‌రెడ్డి, మసూద్, పత్తి కొనుగోలు కేంద్రం అధికారి రమేష్‌చౌదరి, మార్కెట్ కమిటీ కార్యదర్శి భగవంతు తదితరులు ఉన్నారు.

## జనాభా నిష్పత్తిన రిజర్వేషన్లు కేటాయించాలి

(మొదటి పేజీ తరువాయి)

బిసిలకు రిజర్వేషన్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బిసి జాగృతి సేన నాయకులు వీరేష్, రజక, గొడుగు నరసింహులు, గోపాల్, సురభి విజయ్‌కుమార్, గండీడు వెంకటేష్, నరసింహులు, శ్రీనివాస్ యాదవ్, ఎడ్లకురుమయ్య, లింగంపేట శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీమ్‌రాజ్, రామస్వామి, మల్లెబోయినపల్లి గోపాల్, కావలిరాములు, శ్యామ్, మక్తల్ సునిల్ పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**■ విడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**





విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్,అధికారులు

**నారాయణపేట టౌన్,నవంబరు 02 ప్రభాతవార్త:** జిల్లాలో నిర్ధేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ఉన్నతాధికారులతో కలసి అన్నిజిల్లాల కలెక్టర్లతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించగా, ధాన్యం కొనుగోళ్లపై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌర సరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డిఎస్ చౌహాన్ అధికారులకు సూచించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్ధవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్నరకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్‌కు రూ. 500ల బోనస్ ప్రకటించిందని తెలిపారు. జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాలు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు చేయవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతులకు ఎటువంటి నష్టంరావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొనికొనుగోలు కేంద్రాలకు తీసుకునిరావాలని మంత్రి సూచించారు. జిల్లాలోని రైస్‌మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులుజారీ చేసిందని వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు.రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, ప్రభుత్వ ఉత్తర్వులు 27పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్రపరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గోడౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలోధాన్యం కొనుగోలు ఫోన్ నంబర్‌తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లో చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్,ఆర్‌డిఓ రామచందర్‌నాయక్, వ్యవసాయ అధికారి జాన్‌సుధాకర్,డిఆర్‌డిఎ మొగులప్ప,సివిల్ సప్లైఅధికారి సుదర్శన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి

- ◆ బకాయిలు పెండింగ్ లేని మిల్లర్లకే అవకాశం
- ◆ 10 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ చేయాలి
- ◆ రైస్ మిల్లర్లు సహకరించాలి
- ◆ మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి





మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్రబోయి

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 02 ప్రభాతవార్త:** జిల్లాలోని రైస్ మిల్లర్లు వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో భాగస్వాములై సహకరించాలని, రైతులకు ఇబ్బంది కలగకుండా వెంటనే ధాన్యం దిగుమతి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ఎన్.ఐ.సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించి ధాన్యం కేటాయింపు, బ్యాంకు గ్యారంటీ గురించి మిల్లర్లకు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరిధాన్యం కేటాయింపు చేసేందుకు బ్యాంకు గ్యారంటీ లేదా సెక్యూరిటీ డిపాజిట్ పౌర సరఫరాల శాఖ డిఎంకు సమర్పించాలని అన్నారు మిల్లులకు సరఫరా చేసే ధాన్యానికి బ్యాంకు గ్యారంటీ, సెక్యూరిటీ డిపాజిట్ తప్పనిసరి అనిఅన్నారు.పౌర సరఫరాల కార్పోరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎటువంటి అవకతవకలకు తావివ్వకుండా రైస్ మిల్లులకు బ్యాంకు గ్యారంటీ ఆధారంగా కేటాయింపు చేయడం జరుగుతుందని ప్రభుత్వం పాలసీ నిర్ణయించి జి.ఓ 27 ద్వారా ఉత్తర్వులు జారీ చేసిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఎటువంటి బకాయిల చరిత్రలేని మిల్లర్లు, మిల్లింగ్ సామర్థ్యంపై 10శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25శాతం సెక్యూరిటీ డిపాజిట్, గతంలో బకాయి లు ఉండి సకాలంలో పెనాల్టీతో సహా చెల్లించిన మిల్లర్లు 20 శాతం బ్యాంకు గ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపా జిట్, వంద శాతం బకాయిలు చెల్లించి 25 శాతం పెనాల్టీతో డిఫాల్ట్ ఉన్న మిల్లర్లు 25శాతం బ్యాంకుగ్యారంటీ లేదా 25 శాతం సెక్యూరిటీ డిపాజిట్ సమర్పించాలని అన్నారు. ప్రభుత్వం మిల్లర్ల సంక్షేమం దృష్ట్యా మిల్లింగ్ ఛార్జీలను సన్నరకంకు 40 శాతం దొడ్డు రకంకు 30శాతం పెంచినట్లు తెలిపారు.మిల్లర్లు ప్రభుత్వ ధాన్యం 50 శాతం మిల్లింగ్‌చేస్తేనే ప్రైవేట్ ధాన్యం 50శాతం మిల్లింగ్ చేయుటకు అనుమతి నివ్వడం జరుగు తుందని ఈ మేరకు ప్రభుత్వ ఉత్తర్వు నం.25 జారీ చేసినట్లు తెలిపారు. మిల్లర్లు సీఎంఆర్ డెలివరీ పూర్తి చేసినవెంటనే బ్యాంక్ గ్యారంటీ విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్, జిల్లా పౌర సరఫరాల సంస్థ డిఎం విక్రమ్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన జోగులాంబ జోన్ డిఐజి



డిఐజి చౌహాన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న రావుల గిరిధర్

**వనపర్తి, నవంబరు 02 ప్రభాతవార్త:** వార్షిక తనిఖీల్లో భాగంగా జోగులాంబ జోన్.డి.ఐ.జి ఎల్.ఎస్‌చౌహాన్ ముందుగా ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న డి.ఐ.జి ని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పుష్ప గుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లా సాయుధ దళ పోలీసుల చేత గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కొత్తకోట సర్కిల్ కార్యాలయాన్ని,కొత్తకోట పోలీస్ స్టేషన్, జల్లా ఘణపుర్ పోలీస్‌స్టేషన్, ఆత్మకూరు సర్కిల్ లో అమరచింత పోలీస్‌స్టేషన్ ,వనపర్తి సర్కిల్ కార్యాలయం, పానుగల్ పోలీస్‌స్టేషన్,డిఎస్పి కార్యాలయాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంను జిల్లా ఎస్పీరావుల గిరిధర్ తో కలిసి సందర్శించి ఆయా స్టేషన్‌ల రికార్డ్స్ ను, పరిసరాలను,పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది నిర్వహిస్తున్న విధులను, జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయా సెక్షన్ అధికారుల రికార్డ్స్‌ను తనిఖీ చేశారు. అందులో భాగంగా ముందుగా కొత్తకోటలోని సర్కిల్ కార్యాలయాన్ని పరిశీలించారు. సర్కిల్ కార్యాలయానికి సంబంధించిన సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్,క్రైం డైజెస్టర్ రికార్డు, ప్రభుత్వ ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్‌లలో డయల్ 100 కాల్ రాగానే వెంటనే ఆయా పోలీస్ స్టేషన్‌ల సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించినేటట్లుచూడాలని, అలాగే బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నింతరం 24(7) గస్తీ నిర్వహించినట్లు ఆయా ఎస్సైల ద్వారా చర్యలు చేపట్టాలని కొత్తకోట సీఐ,రాంబాబు కు సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖి చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ సూచించారు,కొత్తకోట పోలీస్ స్టేషన్ ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు, రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ ఓ,మైన్ రెస్ట్ రూమ్,లాక్ అప్ రూమ్ ను తదితర ప్రదేశాలను పరిశీలించారు. స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ,సెంట్రీ రిలీఫ్, బుక్ డ్యూటీ రోస్టర్, విలేజ్ రోస్టర్, ప్రాసెస్ రిజిస్టర్,బీట్ డ్యూటీ బుక్స్,సస్పెక్ట్ చెక్ రిజిస్టర్లు, సూపిరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్,ఫైనల్ రిపోర్ట్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు.వనపర్తిలో డిఎస్పీ కార్యాలయ రికార్డ్స్ అయిన ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసుల నమెదు వివరాలు, తదితర అంశాలను డి.ఎస్పి ,వెంకటేశ్వరరావు ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యలయంలో నిర్వహించే క్రైమ్ రిజిస్టర్, గ్రేవ్ కేస్ రిజిస్టర్,ఓ ఈ రిజిస్టర్ ,మైనర్ పి.ఆర్ రిజిస్టర్,ఇన్స్పెక్షన్స్, విసిట్స్ రిజిస్టర్,ఎఫ్‌ఎస్‌ఎల్ రిపోర్ట్ రిజిస్టర్,టప్పల్ డెలివరీ రిజిస్టర్, సుపిరియర్ ఆఫీసర్స్ విసిట్స్ రిజిస్టర్,ఇతర రిజిస్టర్ లను పరిశీలించారు. అలాగే షీ టీం పర్ఫామెన్స్ రిజిస్టర్ లను పరిశీలించి రికార్డుల మెంటెనేన్స్ నిర్వహణ ను పరిశీలించారు.అన్ని పోలీస్ స్టేషన్‌లు, సర్కిల్ కార్యాలయంలో 5ఎస్ అమలు తీరును,ఫంక్షనల్ వర్టికల్‌నిర్వహణను పర్యవేక్షించాలని అన్నారు. ఆయా పోలీస్ స్టేషన్ లలో నమోదు అయిన కేసుల పై తరచు ఎస్సై లు,సిఐ లతో రివ్యూ సమావేశాలు నిర్వహించి పర్యవేక్షించాలని అన్నారు. ఫ్రెఢ్లీ పోలీంగ్ ను మరింత బలోపేతం చేసేందుకు పోలీస్ అధికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇవ్వాలని డిఎస్పీ కి తెలిపారు. జిల్లాలో తరచుగా పోలీస్ స్టేషన్ లను, సర్కిల్ కార్యాయాలను విసిట్ చేసి పర్యవేక్షించాలని అన్నారు. అలాగే వనపర్తి సర్కిల్ కార్యాలయం రికార్డ్స్ ,పాన్‌గల్ పోలీస్ స్టేషన్, ఆత్మకూరు సర్కిల్ అమరచింత పోలీస్ స్టేషన్ రికార్డ్స్



ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా కార్యాలయల సిబ్బంది, పోలీస్ స్టేషన్ ల సిబ్బందితో డి.ఐ.జి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నందు 5ఎస్ ను ఎవరి పరిధిలో వారు నిత్యం అమలు అయ్యేటట్లు చూసుకోవాలని,స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళ అధికారులకు రెస్ట్ రూమ్ సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు. వారు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషర్ నుండి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్,పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని ,రోఉ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని తెలుసుకొని ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్,పెట్రోల్‌కార్ నిరంతరం 24(7) గస్తీ నిర్వహించాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్స్, పాత నేరస్థుల పై నిఘా పెట్టాలని బ్లూ కోల్ట్స్ సిబ్బందికి అధికారులకు సూచించారు. గంజాయి, గుట్కా గుడుంబా సరఫరాను, గ్యాంబ్లింగ్‌పై నిఘా ఉంచాలని అన్నారు. సిసిటిఎన్‌ఎస్ అప్లికేషన్ పై అందపు అవగాహన కలిగి ఉండాలని, కమ్యూనిటీ పోలింగ్, ఫ్రెండ్లీ పోలీంగ్ విధానాన్ని అమలు పరచాలని ప్రజలకు ఎప్పుడుఅందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండాతక్షణమే స్పందించాలని, సిబ్బంది అందరూ బాధ్యత యుతంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు.జిల్లా పోలీస్ కార్యాలయం తనిఖీలు: జిల్లా పోలీస్ కార్యాలయం తనిఖీకి వచ్చినడి.ఐ.జి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం పరిసరాలను పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ విభాగాలు అయిన ఎస్‌బి, డిసిఆర్‌బి రికార్డులను,ఎ-సెక్షన్, బి-సెక్షన్ విభాగాల రికార్డులను ,హెడ్ క్వార్టర్స్‌కు సంబంధించిన ప్లాటూన్ రికార్డ్స్, అడ్మిన్ స్టోరేరికార్డ్స్,బెల్ ఆఫ్ ఆర్మ్స్ (ఆయుధాల) రికార్డ్స్‌లను,ఎంటి సెక్షన్ రికార్డ్స్,హోం గార్డ్స్ రిజిస్టర్‌లను, డాగ్ స్క్వాడ్‌రికార్డులను, రిజిస్టర్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో విభాగాల సిబ్బంది పని తీరును ఎస్పీ డి.ఐ.జికి వివరించారు. కార్యాలయం సిబ్బందితో మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది సర్వీస్ కు సంబంధించి వచ్చే విన్నపాల ఉన్నతాధికారుల ఆదేశాల పై ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఎస్పీ జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ తీసుకుంటున్న చర్యలపైడి.ఐ.జి సంతృప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వర రావు, సైబర్ క్రైమ్ డిఎస్పి, రత్నం,వనపర్తి సిఐ,కృష్ణ, కొత్తకోట సీఐ,రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్,నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్‌లు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్సైలు ,జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్లు వరిధాన్యం కొనుగోలులో ప్రభుత్వానికి బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలి

**నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

**నారాయణపేట టౌన్,నవంబరు 02 ప్రభాతవార్త :** రైస్ మిల్లర్లు వరిధాన్యం కొనుగోలులో ప్రభుత్వానికి బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్ల యాజమాన్యం, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రైస్ మిల్లర్లు 10 శాతం గ్యారంటీ ఇస్తూ సోమవారం నాటికి అగ్రిమెంట్లు పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సివిల్ సప్లై అధికారి సుదర్శన్,రైస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, కార్యదర్శి భరత్, నారాయణ, జగదీష్,హరీష్, వీరేష్ పాల్గొన్నారు.

## మయూరి వాహనంపై ఊరేగిన శ్రీనివాసుడు

**చిన్నచింతకుంట,నవంబరు 02 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతూ పేదల తిరుపతిగా పేరు గాంచిన శ్రీకురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలలోభాగంగా శనివారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసుడు మయూరి వాహనంపై ఊరేగారు. రంగురంగు పూలతో అలంకరించిన పల్లకిలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడి ఉత్సవ విగ్రహాలను ఉంచి వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ప్రధానాలయం నుంచి అల్లిపూర్‌కు చెందిన దాసులుస్వామివారి పల్లకిని ఒంటిమెట్టు వరకు స్వామివారు మయూరి వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమి చ్చారు. మయూరి వాహనంపై ఊరేగిన స్వామివారిని కనులారా వీక్షించి భక్తులు పునీతులయ్యారు. ఈ వాహన సేవలో దేవస్థాన ఛైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, ఆలయ ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ సురేందర్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా దొంగలు పట్టివేత

(మొదటి పేజీ తరువాయి)

వినియోగించేవారని సీఐ పేర్కొ న్నారు. దొంగల నుంచి సొమ్మును రీకవరి చేసి వీరిపై కేసులు నమోదు చేయడంతో ఇర్టిక్ కార్డునుసీజ్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ పేర్కొన్నారు.వెల్దండ ఎస్ఐ కురుమూర్తి, కల్వకుర్తి ఎస్ఐ మాధవరెడ్డి, వంగూరు ఎస్ఐ మహేందర్,పీసీ ఆంజనేయులు,హరి, కిశోర్‌రెడ్డి, రాంబాబు,శ్రీనివాస్‌రెడ్డిలు కేసుచేధించినందుకు ఎసీ ్ప అభినందించినట్లు సీఐ పేర్కొన్నారు.

## పాలమూరు విశ్వవిద్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ



**మహబూబ్‌నగర్,నవంబరు 02 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహిస్తున్న బిసి గర్జనకు మేధావులు బిసి సంఘం నాయకులు తరలివచ్చివిజయవంతం చేయాలని నాయకులు కోరారు. పాలమూరు విశ్వవిద్యాలయం ఆవరణలో బిసి గర్జనకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ బిసిజనగణనకు సంబంధించి మహబూబ్‌నగర్ జిల్లాకు తెలంగాణ బిసి కమిషన్ వస్తున్న సంద ర్భంగా బిసి కమిషన్‌కు నివేదిక రూపంలో బిసి సమస్యలను అందరి దృష్టికి తీసుకుపోయే విధంగా ఆదివారం మహబూ బ్‌నగర్‌లో క్రౌన్ గార్డెన్‌లో జరిగే బిసి మహాగర్జన నిర్వహి స్తున్నట్లు బిసి సంఘం నాయకులు తెలిపారు. జిల్లాలోని బిసి మేధావులు అన్ని బిసి సంఘాల నాయకులు బిసి విద్యార్థులు పాల్గొనాలని అధిక సంఖ్యలో తరలివచ్చి బిసిల ఆకాంక్షలను తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో సంజీవ్ ముదిరాజ్, బెక్కం జనార్ధన్, ప్రభాకర్, బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు ఇమ్మడివెంకటేష్, పాలమూరు విశ్వ విద్యాలయం ఆన్ టీచింగ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రామ్మోహన్, పాల మూరు విశ్వవిద్యాలయం వైస్ ప్రిన్సిపాల్ డా. మణమోని కృష్ణయ్య, రాఘవేందర్, డా. బి.రవీందర్‌గౌడ్, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు రాయప్ప, పిజి విద్యార్థులు పాల్గొన్నారు.

## కళ్యాణం...కమనీయం

- ◆ స్వామివారి కళ్యాణాన్ని తిలకించిన భక్తజనం
- ◆ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఛైర్మన్ దంపతులు





స్వామివారి కళ్యాణాన్ని నిర్వహిస్తున్న వేద పండితులు

**చిన్నచింతకుంట,నవంబరు 02 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడిగా కొలువబడుతున్న శ్రీకురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ కురుమూర్తి స్వామి కళ్యాణ మహోత్సవం కమనీయం.. రమణీయంగా వేద పండితులు జరిపించారు. ఉదయం ఆవాహిత దేవతా పూజలు,ధ్వజారోహణం,భేరిపూజ, 108 అష్టోత్తర శత కలశాభిషేకాలను ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. మధ్యాహ్నం స్వామివారి ప్రధానాలయంలో మంగళ వాయిద్యాల నడుమ శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీనివాసుడి ఉత్సవ విగ్రహాలను వేదపండితులు తీసుకురాగా స్వామివారి ఉత్సవ విగ్రహాలకు వేద మంత్రోచ్చరణలతో ఆలయ అర్చకులు కళ్యాణ మహోత్సవ తంతును కొనసాగించారు.వేద పండితులు శ్రీదేవిభూదేవి సమేత శ్రీ కురుమతి స్వామికి ముత్యాల తలంబ్రాలు పోస్తూ కళ్యాణాన్ని జరిపించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో దేవస్థానం ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి,దంపతులు పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ కురుమతి స్వామి కళ్యాణ మహోత్సవవాన్ని కనులారా వీక్షించి పునీతులయ్యారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న ఛైర్మన్, తదితరులు